ప్రజా రిపబ్లిక్ స్పెషల్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No: APTEL/2023/87888
మంగళవారం
26 ఆగస్టు 2025

బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ప్రజలను నియంత్రించకూడదు:చంద్రబాబు

అమరావతి, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్): రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఖరీఫ్లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు.



సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్ఎల్బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు అంశం పైనా చర్చించారు. "మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించకూడదు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలి" అని చంద్రబాబు అన్నారు.

గాంధీ కుటుంబమే నాకు దైవం:ఆర్ఎస్ఎస్ గీతం వివాదంపై డీకే శివకుమార్

బెంగళూరు, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్): కర్ణాటకలో ఒకవైపు 'సీఎం మార్పు' అంశంపై ఊహాగానాలు వినిపిస్తుండగా.. మరోపక్క ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆర్ఎస్ఎస్ ప్రార్థనా గీతాన్ని ఆలపించటం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దాంతో కాంగ్రెస్ నేతలంతా ఆశ్చర్యానికి గురయ్యారు.

ఈ వ్యవహారంపై తాజాగా డీకే స్పందించారు. "భాజపాను విమర్శించేందుకే నేను ఆ పాట పాడాను. కానీ కొందరు దీనిద్వారా రాజకీయ లబ్ధి పొందాలని అనుకుంటున్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారు. నేను ఎవరి మనోభావాలు దెబ్బతీయాలని అనుకోవడం లేదు. ఈ వ్యవహారంతో ఎవరైనా బాధపడిఉంటే.. అందుకు చింతిస్తున్నాను. నేను క్షమాపణలు చెప్తాను. అయితే అవి రాజకీయ ఒత్తిడివల్ల చెప్పే క్షమాపణలు కాదు" అని డీకే వెల్లడించారు. అలాగే గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీపై తనకున్న నిబద్ధత తిరుగులేనిదని వ్యాఖ్యానించారు. "నేను కాంగ్రెస్ వ్యక్తిగానే జన్మించా.. అలాగే మరణిస్తా. గాంధీ కుటుంబం నాకు దైవంతో సమానం. నేను వారి భక్తుడిని" అని స్పష్టం చేశారు. ఇటీవల చిన్నస్వామి క్రీడా మైదానంలో తొక్కిసలాట అంశంపై బదులిస్తున్న సందర్భంగా డీకే ఆలపించటం సభను కాసేపు ఆలోచనలో పడేసింది. తనపై విపక్ష సభ్యులు చేస్తున్న ఆరోపణలు సహేతుకంగా లేవని, భాజపా పాలిత రాష్ట్రాల్లో సంభవించిన తొక్కిసలాట ఘటన వివరాలు తన వద్ద ఉన్నాయన్నారు. ఈ సందర్భంగానే 'నమస్తే సదా వత్సలే మాతృభూమే' అంటూ ఆ సంస్థ ప్రార్థన గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా భాజపా సభ్యులు బల్లలు చరుస్తూ మద్దతిచ్చారు. సభ రికార్డుల నుంచి ఈ గీతాన్ని

తొలగించరాదంటూ వారు నినదించారు. డీకే శివకుమార్ ఇలా వ్యవహరించడం ఇదే తొలిసారి కాదు. గతంలో అమిత్ షాతో కలిసి సమావేశంలో పాల్గొనడం, కుంభమేళాలో పుణ్య స్నానం, ఇటీవల ప్రధాని మోదీతో దిల్లీలో భేటీ, యడియూరప్పతో తరచూ మంతనాలు, తాజాగా ఆర్ఎస్ఎస్ గీతం పాడటం అధిష్ఠానానికి ప్రత్యేకంగా సంకేతాలు పంపడం కిందికే వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నాయకత్వ మార్పు అంశం తెరపైకి వచ్చినప్పుడు, తనపై పార్టీలో వ్యతిరేకత పెరిగినప్పుడు భాజపాతో సఖ్యతగా ఉన్నట్లు సందేశాలు పంపుతుంటారు. తనకు భాజపా నుంచి మంచి అవకాశాలున్నాయన్నట్లు తమ పార్టీకి తెలియజేయటమే లక్ష్యమని పలువురు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

రాహుల్‌తో కలిసి 'ఓటర్ అధికార్' యాత్రలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

పట్నా, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్): ఓటర్ల జాబితాలో లోపాలను ఎత్తిచూపుతూ బిహార్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సుపౌల్లో నిర్వహించిన పాదయాత్రకు రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన హాజరయ్యారు. సీఎం రేవంత్తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, వాకిటి శ్రీహరి, డీసీసీ అధ్యక్షుడు రోహిన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదు :రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

విశాఖపట్నం, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్): ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కొత్తగా తయారు చేసిన యుద్ధ నౌకలు 'ఉదయగిరి(ఎఫ్ఎ35)', 'హిమగిరి(ఎఫ్34)'లను విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్లైన్ సర్వీస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థ్యం ఈ నౌకల సొంతం. ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్నాథ్ సింగ్ తెలిపారు. "స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం" అని రాజ్నాథ్ సింగ్ తెలిపారు.

రైతులు ధర్నాలు చేస్తుంటే.. సీఎం, మంత్రులు ఎక్కడ?: కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 26, (రిపబ్లిక్ న్యూస్): యూరియాను కాంగ్రెస్ ఎంపీలు తేలేరు.. భాజపా ఎంపీలు అడగరు అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రైతులు యూరియా కోసం అనేక పాట్లు పడుతున్నారని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. "యూరియా కోసం రైతులు ధర్నాలు చేస్తుంటే.. సీఎం మంత్రులు ఎక్కడున్నారు? సమస్యలు ఇక్కడుంటే సీఎం, మంత్రులు ఉండేది దిల్లీ, బిహార్ లోనా? జాతీయ పార్టీలకు ఓట్లు.. రాష్ట్ర ప్రజలకు పాట్లు" అని కేటీఆర్ పేర్కొన్నారు.

నాపై కోపం ఉంటే అలా రాయండి.. కానీ: నారా రోహిత్

నారా రోహిత్ ప్రధాన పాత్రలో వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం సుందరకాండ. వృతి వాఘాని, శ్రీదేవి విజయ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. ఆగస్టు 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ను నిర్వహించారు. ఈ ఈవెంట్లో రోహిత్ మాట్లాడుతూ సినిమా వెనక ఎంతోమంది కష్టం ఉంటుందన్నారు. "ఈ సినిమా షూటింగ్ దేస్సు ఎప్పటికీ మర్చిపోలేను. దర్శకుడు వెంకటేశ్ కారణంగానే 'సుందరకాండ' ఇంత అద్భుతంగా వచ్చింది. ఒక డైరెక్టర్, హీరోను నమ్మి ఎన్ని రోజులు అతనితో ఉంటాడో నాకు తెలియదు.. కానీ, ఈ సినిమా కోసం వెంకీ మాత్రం నాతో 6 ఏళ్లు కలిసి ప్రయాణం చేశారు. ఇది కచ్చితంగా హిట్ అవుతుందని నమ్మకం ఉంది. ఇది 27న మీ ముందుకు వస్తుంది. చాలామంది నాపై కోపంతో పోస్టు పెట్టేస్తుంటారు. వాళ్లకు నేను నచ్చకపోవడానికి ఎన్నో కారణాలు ఉండొచ్చు. కానీ, సినిమా అంటే నేను ఒక్కడినే కాదు.. దానివెనక ఎంతోమంది ఉంటారు. వాళ్ల కష్టం దాగి ఉంటుంది. నా మీద కోపం ఉంటే సినిమా నచ్చలేదని రాయండి ఫర్వాలేదు. కాకపోతే నిజంగా థియేటర్ కు వెళ్లి చూసి నచ్చితేనే సపోర్ట్ చేయండి. నచ్చకపోతే మీకు నచ్చింది రాయండి. ఏది రాసినా సినిమా చూశాకే రాయండి. అదొక్కటే నేను అడుగుతున్నాను" అని రోహిత్ అన్నారు. ఇక మంచు మనోజ్ మాట్లాడుతూ.. "సుందరకాండ' కోసం వెంకటేశ్ ఎంతో కష్టపడ్డాడు. రోహిత్ కూడా 'భైరవం' సెట్లో ఎప్పుడూ దీని గురించే మాట్లాడుతూ ఉండేవాడు. సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం అంత సులభం కాదు. దానివెనక ఎంతోమంది శ్రమ ఉంటుంది. దూరపు కొండలు నునుపు అంటుంటారు కదా.. దాన్ని నేను బాగా నమ్ముతాను. దూరం నుంచి చూసేవారంతా ఈ ఇండస్ట్రీలో పనిచేసే వారిని 'సినిమా వాళ్లలే' అని ఈజీగా అనేస్తారు. దానివెనక ఎన్నో త్యాగాలు, మరెన్నో ఒడుదొడుకులు ఉంటాయి. వాటిని దాటుకొని రాగలిగితేనే ఈ రోజు ఈ స్థాయికి వస్తాం. రోహిత్ మొదటినుంచి భిన్నమైన కథలు ఎంచుకుంటుంటారు. ఏ సపోర్ట్ లేకుండా సొంతంగా ఈ స్థాయికి వచ్చారంటే అది సామాన్యమైన విషయం కాదు. ఇక శ్రీదేవి, నేను చిన్నప్పటి నుంచి కలిసి పెరిగాం. చెన్నైలో పెద్ద రౌడీ తను. నన్ను సరదాగా ర్యాగింగ్ చేసేది" అని చెప్పారు.

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

రిపబ్లిక్ స్పోర్ట్స్

బుమ్రా జట్టులో లేనప్పుడే.. నేను ఎందుకు బాగా ఆడతానంటే..:మహ్మద్ సిరాజ్

టీం ఇండియా పేసర్ మహ్మద్ సిరాజ్ ఇటీవల ముగిసిన ఇంగ్లాండ్ టూర్లో లో తన సత్తా చాటాడు. అయిదు టెస్టుల్లో ఏకంగా 23 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ సిరీస్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా నిలిచాడు. అలాగే రెండు సార్లు అయిదు వికెట్ల ప్రదర్శన కూడా చేశాడు. ముఖ్యంగా ఆఖరి టెస్టులో టీమిండియా విజయంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో భారతజట్టు ఈ సిరీస్ను 2-2తో సమం చేసుకుంది. వర్క్ నేపథ్యంలో జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్లో కేవలం మూడు మ్యాచ్లు మాత్రమే ఆడగలిగాడు. అతడి గైర్హాజరీలో పేస్ దళాన్ని సిరాజ్ ముందుండి నడిపించాడు. బుమ్రా జట్టులో లేనప్పుడు తాను మరింత మెరుగ్గా రాణించడానికి గల కారణాన్ని అతడు ఓ ఇంటర్వ్యూలో వివరించాడు. 'బాధ్యతను మోయడానికి నాకు అవకాశం వచ్చినప్పుడు.. నేను ఒక సాధారణ సిరీస్లోనూ మెరుగైన ప్రదర్శన చేస్తాను. బాధ్యత నాలో ఆనందాన్ని రేకెత్తిస్తుంది. ఆత్మవిశ్వాసాన్నీ పెంచుతుంది. జస్ప్రీత్ బుమ్రా వెన్ను గాయం కారణంగా కొన్ని మ్యాచ్లకు అందుబాటులో లేడు. అలాగే అతడి వర్క్ డ్ నేపథ్యంలో బౌలింగ్ యూనిట్లో సానుకూల వాతావరణాన్ని కొనసాగించడానికి నావంతు ప్రయత్నం చేస్తున్నాను. నేను నా సహచరులు, ఆకాశ్ దీప్ ఇతర బౌలర్లతో మాట్లాడుతున్నప్పుడు.. మనం దీన్ని సాధించగలమనే నమ్మకాన్ని వారిలో కలిగించేందుకు కృషి చేశా. మనం ఇప్పటికే సాధించిన వాటిని మళ్లీ చేసి చూపించవచ్చని వారితో చెప్పాను' అని సిరాజ్ వివరించాడు. మహ్మద్ సిరాజ్ ఇప్పటి వరకు టీమ్ ఇండియా తరపున 41 టెస్ట్ మ్యాచ్లు ఆడాడు. 31.1 యావరేజ్తో 123 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. 5 సార్లు అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అలాగే 44 వన్డేల్లో 24 యావరేజ్తో 32 వికెట్లు తీసుకున్నాడు. ఒక్కసారి అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడు. 16 టీ20ల్లో 32.3 యావరేజ్తో 14 వికెట్లు పడగొట్టాడు. ఇంకా 108 ఐపీఎల్ మ్యాచ్లు ఆడిన సిరాజ్ 30.7 యావరేజ్తో 109 వికెట్లు కూల్చాడు.

ఇంటి చిట్కాలు

ఎన్నిసార్లు చేసినా చపాతీలు అప్పడాల్లా వస్తున్నాయా, కాస్త్ స్టెప్స్ ఫాలో అయితే మెత్తని సాఫ్ట్ చపాతీలు మీరూ చేస్తారు

మన ఇళ్లలో చాలా మంది చపాతీలు చేస్తుంటారు. అయితే, కొంతమందికి ఇవి మెత్తగా సాఫ్ట్గా వస్తే, మరికొంతమందికి అప్పడాల్లా వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి.

ఏ పని అయినా మనం మొదలుపెట్టగానే రాదు. చేయగా చేయగా అందులో మనం ఎక్స్పర్ట్స్ అయిపోతాం. అందులోనే చపాతీలు కూడా. చపాతీలు చేయడం చాలా మందికి కష్టమైన పనిలా అనిపిస్తుంది. అంత ఈజీగా రావు కూడా. ఇదివరకటి రోజుల్లో చపాతీలు, రోటీలు ఎక్కువగా నార్త్ వాళ్లు మాత్రమే చేసుకునే డిష్లా ఉండేది. కానీ, ఇప్పుడు చాలా మంది చపాతీలను మన డైటల్లో భాగం చేసుకున్నారు. బరువు తగ్గాలనుకునేవారు రాత్రుళ్లు అన్నం బదులు చపాతీలనే తింటున్నారు. మరి అంత ఇంపార్టెన్స్ ఉన్న చపాతీలని చక్కగా చేసుకుని తినడం అందరికీ అంత త్వరగా రాదు. కానీ, కొన్ని టిప్స్ ఫాలో అయితే, అందరూ కూడా యాడ్లో చూపించినంత సాఫ్ట్ చపాతీలను చేయొచ్చు. మరి అదెలానో తెలుసుకోండి.

మంచి గోధుమపిండి



ముందుగా చపాతీలు చేయడానికి మంచి గోధుమపిండి తీసుకోవాలి. మార్కెట్లో దొరికే చాలా రకాల పిండిలో కల్తీ జరుగుతోంది. అలా కాకుండా మంచి చపాతీ పిండి తీసుకోండి. మీకు వీలైతే గోధుమలు తీసుకునే మీర మిల్లు పట్టించండి. దీంతో స్వచ్ఛమైన, కల్తీ లేని గోధుమ పిండిని వాడుకోవచ్చు.



పిండి కలుపుకోవడం

ఇప్పుడు పిండిలో కొద్దిగా ఉప్పు, మరికొద్దిగా నూనె కావాలనుకుంటే నెయ్యి వేసి కలపండి. ఆ తర్వాత కొద్దికొద్దిగా నీరు కలుపుతూ పిండిని గట్టిగా కలపండి. అయితే, నీరు కలిపే విషయంలో జాగ్రత్త అవసరం. కొద్దికొద్దిగా నీరు వేయాలి. పిండి మరీ గట్టిగా ఉండకూడదు. అలా అని మరీ లూజ్గా ఉండకూడదు. చక్కగా మెత్తగా కలుపుకోండి.

పక్కన పెట్టడం

కలిపి పెట్టుకున్న పిండిని మినిమం 15 నిమిషాలు ఓ పల్చని గుడ్డ కప్పి దానిపై ఓ బౌల్ పెట్టి నాననివ్వండి. దీంతో పిండి చక్కగా నానుతుంది. చపాతీలు కూడా చక్కగా మృదువగా వస్తాయి. పిండిని ఆరనివ్వకుండా చూడండి.

చపాతీలు చేయండి

ఇప్పుడు నానిన పిండిని చిన్న చిన్న ముద్దల్లా చేసి ఒక్కో ముద్దని చపాతీల్లా చేయాలి. కొద్దిగా స్ప్రెడ్ చేయగానే వాటిపై కొద్దిగా నెయ్యి, పొడి పిండి చల్లండి. దీనిని చుట్టి ఓ రోల్ చేసి ఇప్పుడు మళ్లీ చపాతీలు చేయండి.

కాల్చడం

ఇలా తయారైన చపాతీలను వేడి చేసిన పెనం మీద వేయండి. ఒక వైపు కాస్తా బబుల్స్లా రానే తిప్పేసి మరోవైపు కొద్దిగా నూనె లేదా నెయ్యి వేసి చక్కగా కాల్చండి. ఇలా ప్రతీ స్టెప్ పర్ఫెక్ట్గా చేస్తే పూరీల్లా పొంగే చపాతీలు రెడీ అవుతాయి. మనం చేసేటప్పుడు ఓ సారి రోల్ చేసి మళ్లీ చేశాం కాబట్టి, లోపల కూడా పొరలు పొరలుగా చక్కగా వసా-ాయి. ఈ చపాతీలను మీకిష్టమైన కూరతో ఆస్వాదించడమే.